ఆసిఫాబాద్ టౌన్ : జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఏఎస్పీ ప్రభాకర్ రావు

మంచిర్యాల టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఉప్పలయ్య, కమిషనర్ మారుతీప్రసాద్

రెబ్బెన : బెల్లంపలిల ఏరియా గోలేటి జీఎం కార్యాలయంలో జీఎం రవిప్రసాద్, అధికారులు


జన్నారం : విగ్రహానికి పూలమాలు వేసి, నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మందమర్రి : పట్టణంలోని విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

సీసీసీ నస్పూర్ : నివాళులర్పిస్తున్న టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, నాయకులు

సార్ ఆశయాలు కొనసాగించాలి

- అందరూ ఆదర్శంగా తీసుకోవాలి
- ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి
- నివాళులర్పించిన నాయకులు, అధికారులు

తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగించాలని, అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు నాయకులు, అధికారులు పేర్కొన్నారు. మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మంగళవారం సార్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లెలు, పట్టణాల్లోని చౌరస్తాలు.., ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆరు దశాబ్దాలపాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను చాటిచెప్పిన గొప్ప మహనీయుడని కొనియాడారు.

- మంచిర్యాలటౌన్/ఆసిఫాబాద్ టౌన్/చెన్నూర్ టౌన్/చెన్నూర్ రూరల్ /జన్నారం/జైపూర్/జైనూర్/కెరమెరి/వాంకిడి/దహెగాం/హాజీపూర్/దండేపల్లి/శ్రీరాంపూర్/తాండూర్/బెజ్జూర్/రెబ్బెన/లక్షెట్టిపేట/సీసీసీ నస్పూర్/కన్నెపల్లి/కాసిపేట/కోటపల్లి/లింగాపూర్/సిర్పూర్(యూ)/భీమారం/మందమర్రి/సిర్పూర్(టీ)/కౌటాల/కాగజ్‌నగర్, ఆగస్టు 6

- మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఉప్పలయ్య, కమిషనర్ మారుతీప్రసాద్, వైస్‌చైర్మన్ మహేశ్, కౌన్సిలర్లు హరికృష్ణ, పోరెడ్డిరాజు, ప్రకాశ్ నాయక్, నాయకులు కిషన్, రవీందర్‌రావు, మేనేజర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.
- ఆసిఫాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే, పీటీజీ గురుకులంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుజాత, ఆయా కార్యాలయాల్లో సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీ సదయ్య, ఆసిఫాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ సతీశ్, ఆర్ఐ అడ్మిన్ పెద్దయ్య, ఆర్ఐ ఎంటీ అంజన్న, డీపీవో ఏవో శ్రీనివాస్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- చెన్నూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో ఎండీ అజ్మత్ అలీ, టైపిస్టు స్వామి, ఎంపీడీవో కార్యాలయ, ఉపాధిహామీ, ఫైర్ స్టేషన్ సిబ్బంది మురళి తదితరులు పాల్గొన్నారు.
- చెన్నూర్ మండలంలోని పొక్కూర్, బీరెల్లి, ఎర్రగుంటపల్లి, నాగాపూర్, కొమ్మెర గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు భూపతి రమాదేవి, సంగెం లక్ష్మి, కార్యదర్శి మౌనిక, ఉపాధి హామీ ఫీల్డ్ ఆఫీసర్ కాశేశ్వరం తిరుపతి గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు..
- జన్నారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లీ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, టౌన్ అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్‌గౌడ్, విశ్వబ్రాహ్మణ సంఘం, ఉద్యోగ జేఏసీ, కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, ఫజల్‌ఖాన్, కడార్ల నర్సయ్య, లెక్కల మల్లయ్య, దుమల్ల ఎల్లయ్య, గోపి సత్యనారాయణ, విజయ్‌కుమార్, దముక కమలాకర్, అంజిత్‌రావు, ఎం రాజశేఖర్, ముజాఫర్ అలీ ఖాన్, లక్ష్మీనారాయణ, సుధీర్ పాల్గొన్నారు.
- జైపూర్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, మంథెన లక్ష్మణ్, శీలం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.
- జైనూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఉపాధి హామీ ఏపీవో నగేశ్, ఈసీ అంకూస్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవ రావ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్ లాలా, మాజీ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు మెస్రం అంబాజీరావ్, మడావి భీంరావ్, పెందూర్ లచ్చు, కొలాం శంకర్, ఖదీర్, గరుడ్‌కర్ కేశవ్, మాజీ ఎంపీటీసీ కుమ్ర భగవంత్‌రావ్, ఆత్రం జుగదిరావ్, జునియర్ అసిస్టెంటుల స్వాతి, పద్మజ, సిబ్బంది సురేశ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.
- కెరమెరి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సయ్యద్ అమ్జద్‌పాషా, సూపరింటెండెంట్ సుధాకర్, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.
- వాంకిడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో లెక్చరర్లు సంతోష్, రాజమౌళి, శ్రీధర్, కిరణ్‌కుమార్, శ్రీకాంత్, తిరుపతి, అశ్విని, విద్యార్థులు పాల్గొన్నారు.
- దహెగాం తహసీల్, ఎమ్మార్సీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీలో తహసీల్దార్ దామె కవిత, ఆయా కార్యాలయాల సిబ్బంది, లెక్కరర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.
- హాజీపూర్ మండలంలోని 13వ ప్రత్యేక తెలంగాణ పోలీస్ బెటాలియన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కమాండెంట్ వెంకటరాములు, అస్టిటెంట్ కమాండెంట్ కాళిదాసు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే టీఎన్జీవో సంఘ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, రాష్ట్ర కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోషియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావ్, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, జిల్లా సభ్యులు రోశయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.
- దండేపల్లి మండల కేంద్రంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ నాయకులు కట్ట వెంకటేశ్, చొప్పదండి రమేశ్, నూతి శ్రీకాంత్, కరుణాచారి, సత్తయ్య, దేవయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి రాజన్న, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, చెన్నమనేని భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
- శ్రీరాంపూర్‌లోని సింగరేణి జీఎం ఆఫీస్ వద్ద జీఎం సంజీవరెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, డీవైజీఎంలు చిరంజీవులు, అరవింద రావు, ఆనంద్‌కుమార్, ఏఎస్‌వో శ్రీధర్‌రావు, పీఎం రాజేశ్వర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, అకౌంట్స్ ఆఫీసర్ పద్మ, ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ హనుమాన్‌గౌడ్, ఎస్ఈ కిరణ్‌కుమార్, సీనియర్ పీవో కాంతారావు, పిట్ కార్యదర్శి రాంచందర్ పాల్గొన్నారు.
- తాండూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పీ శ్రీనివాస్, అధికారులు, నాయకులు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఉద్యమనేత, సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జ్ఞాపకాలను కొనియాడారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ఎంపీడీవో కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.
- బెజ్జూర్ తహసీల్, ఎంపీడీవో తదితర కార్యాలయాల్లో తహసీల్దార్ భూమేశ్వర్, డీటీ భీమ్లా నాయక్, సీనియర్ అసిస్టెంట్ అచ్యుత్‌రావు, నాయకులు జావిద్ అలీ, అబ్దుల్ హకీమ్, మహేశ్, సిబ్బంది ప్రకాశ్, ప్రసాద్, దేవాజీ తదితరులు పాల్గొన్నారు.
- రెబ్బెన మండలం గోలేటి జీఎం కార్యాలయంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, జీఎం రవిప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఏరియా ఎస్‌వోటూ జీఎం మచ్చగిరి నరేందర్, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్ బెహరా, సర్వే అధికారి చంద్రశేఖర్, ఎస్టేట్ అధికారిణి నవనీత, డీజీఎం(ఎఫ్‌అండ్‌ఏ) రామారావు, సివిల్(ఎస్ఈ) బాషా, సీనియర్ పీవో ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఖైరిగూడ ఓసీపీలో గని యాక్టింగ్ మేనేజర్ మధుసూదన్, సీనియర్ పీవో నాగుల వేణు, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, నాయకులు కిరణ్‌బాబు, ఓదేలు, ఆవుల మల్లేశ్, దిలీప్, రాజయ్య, షకీల్, నరేశ్, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఆయా చోట్ల తహసీల్దార్ రామ్మోహన్‌రావు, డీటీ వరలక్ష్మి, ఎంపీడీవో శంకరమ్మ, ఏపీఎం వెంకటరమణశర్మ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రకాశ్, ఆర్ఐ ప్రేంకిరణ్, కార్యదర్శులు పాల్గొన్నారు.
- లక్షెట్టిపేట తహసీల్, మున్సిపల్, ఎంపీడీవో, వ్యవసాయశాఖ, ఏసీడీఎస్ కార్యాలయాల్లో ఎమ్మార్వో దిలీప్ కుమార్, కమిషనర్ రాజశేఖర్, చైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో సరోజ, ఏవో ప్రభాకర్, సీడీపీవో రేష్మా, ప్రభుత్వ దవాఖానలో సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్, అంబేద్కర్ సంఘ భవనంలో మండలాధ్యక్షుడు ముల్కల్ల రాందాస్, పట్టణ అధ్యక్షుడు తొగరి రాజు పాల్గొన్నారు.
- నస్పూర్‌కాలనీ టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, కేంద్ర సహాయ కార్యదర్శి పానుగంటి సత్తయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పొగాకు రమేశ్, నాయకులు ఉత్తేజ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నరేశ్, దుర్గం రవికుమార్, గోపాల్, మారం శ్రీనివాస్, బియ్యాల మల్లేశ్, బిరుదు శ్రీనివాస్, జగదీశ్, హరీశ్, సల్మాన్, సంతోష్‌రెడ్డి, రవి, చంద్రమౌళి పాల్గొన్నారు.
- కన్నెపల్లి జడ్పీ సెకండరీ పాఠశాలలో హెచ్ఎం రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- కాసిపేట ఎంపీడీవో కార్యాలయంలో మాజీ కోఆప్షన్ మెంబర్ సిరాజ్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీనారాయణ, జూనియర్ అసిస్టెంట్ కే తిరుపతి, కార్యాలయ, ఉపాధి హామీ సిబ్బంది.. అలాగే ప్రెస్‌క్లబ్ భవనంలో జయశంకర్ సార్ జయంతి, గద్దర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాలను సామాజిక చైతన్య వేదిక, తెలంగాణ జన సమితి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడు పల్లె మల్లయ్య, మండల ఐకాస కన్వీనర్ శిలోజు మురళి, సామాజిక చైతన్య వేదిక సలహాదారు మద్దినేని చిన్న భీమయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, తెలంగాణ జన సమితి జిల్లా కార్యదర్శి గోనెల శ్రీనివాస్, నాయకులు బోగె పోశం, మేండ్రపు రాజన్న, మాజీ కోఆప్షన్ సభ్యుడు సిరాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.
- కోటపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ ముల్కల్ల సత్యనారాయణ రెడ్డి, జీపీ, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.
- లింగాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కే రాజా రామేశ్వర రావ్, ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి, సూపరింటెండెంట్ రాంచందర్, సీనియర్ అసిస్టెంట్ భూపతిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ బాపురావ్, ఈజీఎస్ ఏపీవో చంద్రయ్య, టీపీ రామకృష్ణ, సీవో ప్రశాంత్ తదితరులున్నారు.
- సిర్పూర్(యూ) ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ సురేశ్, జూనియర్ అసిస్టెంట్లు నవీన్‌రెడ్డి, దీప్తి, టైపిస్ట్ సాయికుమార్ ఈజీఎస్ సీవో కుమ్ర దేవ్‌రావ్ తదితరులున్నారు.
- భీమారం తహసీల్ కార్యాలయంలో పాటు ఆరెపల్లి రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- మందమర్రి పట్టణంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొంగల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో పాతబస్టాండ్ చౌరస్తాలో పట్టణాధ్యక్షుడు జే రవీందర్, మున్సిపల్ ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కేంద్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు బండారి సూరిబాబు, ఎం డీ అబ్బాస్, భట్టు రాజ్‌కుమార్, తోట సురేందర్, మేడిపల్లి మల్లేశ్, పల్లె నర్సింగ్, కోడెం శ్రీనివాస్, భూపెల్లి కనకయ్య, తోగరి లింగమూర్తి, దాసరి నవీన్, పూసాల ఓదెలు, మటన్ శేఖర్, బెల్లం అశోక్, రాజలింగు, వంశీ, శిరీశ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం మనోహర్, ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సీఎంవోఏఐ అధ్యక్షుడు రమేశ్, ఇన్‌చార్జి పర్సనల్ మేనేజర్ మైత్రేయబంధు, డీపీవోఏఐ ఎండీ ఆసీఫ్, సీనియర్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో కమిషనర్ మురళీకృష్ణ, చైర్‌పర్సన్ జంగం కళ, కౌన్సిలర్లు రేవెళ్లి ఓదెలు, అనిల్ రావు, తిరుపతి పాల్గొన్నారు.
- సిర్పూర్(టీ) తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.
- కౌటాల తహసీల్, ఎంపీడీవో కార్యాలయాల్లో తహసీల్దార్ పుష్పలత, ఎంపీవో మహేందర్ రెడ్డి, కౌటాల, తలోడిలో కార్యదర్శులు సాయికృష్ణ, కవిత తదితరులు పాల్గొన్నారు.
- కాగజ్‌నగర్ పట్టణంలోని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జయదేవ్ అబ్రహం తదితరులు పాల్గొన్నారు.
- బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన జక్కుల శ్వేత, కమిషనర్ శ్రీనివాసరావు, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆవునూరి అంజయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సోమయ్య, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గోపాల్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు కాంపల్లి శంకర్, రేష్మ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

తహసీల్దార్ రామ్మోహన్‌రావును సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రెబ్బెన, ఆగస్టు 6 : రెబ్బెన తహసీల్దార్ రామ్మోహన్‌రావును మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. పీఏసీఎస్ ఛైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ అజ్మీరా బాబురావు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కుందారపు శంకరమ్మ, మాజీ సర్పంచ్ తోట లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ రవీందర్, నాయకులు పల్లె రాజేశ్వర్‌రావు, దుర్గరావు, వినోద్‌జైస్వాల్, పాతి రెడ్డి, సాయికృష్ణ, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

దండేపల్లి, ఆగస్టు 6 : 9వ తేదీన నిర్వహించనున్న ఆదివాసీ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఆదివాసీ నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పెంద్రం శ్రీనివాస్, చిన్నయ్య, సోయం కిషన్, అర్జున్, జలపతి, సుంగు, ఎల్లయ్య, చందు, ఆదివాసీ సంఘాల నాయకులు ఉన్నారు.

కరపత్రాలు విడుదల

కోటపల్లి, ఆగస్టు 6 : ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కరపత్రాలను డీటీడీవో గంగారాం ఆవిష్కరించారు. ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో అందరూ పాల్గొనాలని కోరారు. ఆదివాసీ దినోత్సవ కార్యనిర్వాహక సభ్యులు దుగిన జైలు, జేక శేఖర్, సిడంక మాంతయ్య, పెద్దల వెంకటేశ్, కుడిమెత శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాస్ సర్వేలో జిల్లాను ముందుంచాలి

దండేపల్లి, ఆగస్టు 6 : జాతీయ సాధన సర్వే(న్యాస్)లో జిల్లాను అగ్రగామిగా నిలిపేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని కాంప్లెక్స్ హెచ్‌ఎం శంకర్‌గౌడ్ సూచించారు. దండేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో దండేపల్లి, లక్షెట్టిపేట, జన్నారం మండలాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఇటీవల ఫిజికల్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొట్టి రాజన్నను సన్మానించారు. రిసోర్స్‌పర్సన్లు పాత రమేశ్, బీ రాజన్న, అప్పాల మనోహర్, కుంచె కిషన్, లక్ష్మణ్ రావు తదితరులున్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని మానాలి

జన్నారం, ఆగస్టు 6 : ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా మానుకోవాలని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హేమలత పేర్కొన్నారు. మండలంలో కవ్వాల్ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కే శ్రీనివాస్, లోతొర్రె, రాయికుంట అటవీ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

హాజీపూర్, ఆగస్టు 6 : మద్యానికి బానిసై ముల్కల్ల గ్రామానికి చెందిన రాగం శెట్టి రాములు(46) మంగళవారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ గోపతి సురేశ్ తెలిపారు. గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాములు అల్లుడు కొట్టి సతీశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. రాములకు భార్య, ఇద్దరు బిడ్డలు, కొడుకు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

లక్షెట్టిపేట, ఆగస్టు 6 : లక్షెట్టిపేట మున్సిపాలిటీ 7వ వార్డులోని పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీజేపీ బీసీ మోర్చా నాయకులు మంగళవారం కమిషనర్ కల్లెడ రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాల ప్రహరీ శిథిలావస్థకు చేరిందని, పాత జీపీ భవనం నిరుపయోగంగా ఉందని, అందులో పల్లె ధవఖానా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నాయకులు పాంచాల రమేశ్, గడ్డం రాహుల్, రాకేశ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

వేమనపల్లి : మాట్లాడుతున్న ఎస్ఐ శ్యామ్‌పటేల్

కన్నెపల్లి, ఆగస్టు 6 : కన్నెపల్లి మండలం జన్కాపూర్ జడ్పీ పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం తాండూర్ సీఐ కుమారస్వామి గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కన్నెపల్లి ఎస్ఐ గంగారాం, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

వేమనపల్లి, ఆగస్టు 6 : దస్నాపూర్ ఆశ్రమ పాఠశాలలో ప్రహరీ కమిటీ (యాంటీ డ్రగ్ ఆవెర్నెస్) ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులకు నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్ అవగాహన కల్పించారు. కమిటీలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలు, 8, 9, 10వ తరగతుల ఒక్కో విద్యార్థి, ఒక విద్యార్థి తండ్రి, తల్లితో కమిటీని ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాండూర్, ఆగస్టు 6 : తాండూర్ మండలం అచ్చలాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాండూర్ ఎస్ఐ డీ కిరణ్‌కుమార్ అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవజాత శిశువు మృతి

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 6 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు దవాఖానలో నాలుగు రోజుల నవజాత (మగ) శిశువు మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల జిల్లా వెల్లటూర్ మండలం, చెగ్యాం గ్రామానికి చెందిన గడి కాప్పుల శీలత డెలవరీ కోసం దవాఖానకు వచ్చింది. శనివారం 11:30 గంటలకు మగ శిశువుకు జన్మనిచ్చింది. శిశువు ఉమ్మనీరు మింగడంతో పాటు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండడంతో వెంటనే ప్రైవేటు పిల్లల దవాఖానలో చేర్పించారు. అక్కడి వైద్యుడు సోమవారం మధ్యాహ్నం వరకు శిశువుకు చికిత్సచేసి, డిశార్జ్ చేశారు. కుటుంబ సభ్యులు తల్లి ఉన్న దవాఖానకు తీసుకెళ్లారు. మంగళవారం తెల్లవారుజామున ఒక్కసారిగా అపస్మారక స్థితికి వెళ్లి, మృతి చెందాడు. ఈ ఘటనపై వైద్యుడిని వివరణ కోరగా, శిశువు మృతిపై తమ తప్పిదం ఏమీలేదని, సరైన వైద్యం అందించి డిశార్డ్ చేశామని తెలిపారు. ఇక్కడి నుంచి వెళ్లిన 20 గంటల తర్వాత శిశువు మృతి చెందాడని పేర్కొన్నారు. పాలు పట్టించిన వెంటనే పడుకోబెట్టడం వల్ల శ్వాసనాలంలోకి వెళ్లి ఊపిరి ఆడక అపస్మారక స్థితికి వెళ్లి చనిపోయాడని వెల్లడించారు.

కాసిపేట-2 ఇంక్లైన్ సందర్శన

కాసిపేట, ఆగస్టు 6 : మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 ఇంక్లైన్ గనిని మందమర్రి ఏరియా జీఎం ఏ మనోహర్ సందర్శించారు. గనిలో జరుగుతున్న పని విధానాన్ని పరిశీలించారు. ప్రతి ఒక్క ఉద్యోగీ అంకితభావంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. కాసిపేట 2 ఇంక్లైన్ జియోలాజికల్ పరిస్థితుల దృష్ట్యా భద్రత, ఉత్పాదకతను మెరుగుపర్చేందుకు ట్రాక్ లైన్లు, జంక్షన్ల అభివృద్ధి కోసం సంబంధిత అధికారులకు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ రాందాస్, గని మేనేజర్ లక్ష్మీనారాయణ, గ్రూప్ ఇంజినీర్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ, భవన నిర్మాణ కమిటీ

కోటపల్లి, ఆగస్టు 6 : అంబేద్కర్ విగ్రహం, భవన నిర్మాణ కోటపల్లి మండల కమిటీని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు సమక్షంలో ఎన్నుకున్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు ఆసంపల్లి శ్రీనివాస్, జిల్లపల్లి సంపత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో అధ్యక్షుడిగా కుమ్మరి రాజేందర్, ఉపాధ్యక్షుడిగా వేముల లక్ష్మణ్, ఆసంపల్లి మోహన్, ప్రధాన కార్యదర్శిగా జిల్లపల్లి సంపత్ ఎన్నికయ్యారు.

అంతర్జాతీయ పోటీలకు విద్యార్థులు

కాగజ్‌నగర్, ఆగష్టు 6 : కాగజ్‌నగర్ పట్టణంలోని ఫాతిమా కాన్వెంట్ విద్యార్థులు బిందుషా, త్రినాథ్ అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికైనట్లు మాస్టర్ దేవయ్య తెలిపారు. కరీంనగర్‌లో ఈ నెల 4న జరిగిన పోటీల్లో బాలికల విభాగంలో బిందుషా, బాలుర విభాగం(ఆల్ కలర్)లో త్రినాథ్ గ్రాండ్ చాంపియన్‌షిప్ సాధించినట్లు పేర్కొన్నారు. అశ్విత్ రన్నర్ గ్రాండ్ చాంపియన్‌షిప్, వివేక్ తేజ గోల్డ్ మెడల్ సాధించి సత్తాచాటారు. వీరిని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కరాటే మాస్టర్ రవి, రమేశ్, మాస్టర్ దేవయ్య, ప్రిన్సిపాల్, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

ట్రాన్స్‌ఫార్మర్ల పరిశీలన

హాజీపూర్, ఆగస్టు 6 : మండలంలో నూతనంగా రైతుల వ్యవసాయ పొలాల వద్ద, గ్రామాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్